The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

10308 ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైద్రాబాదు దక్కన్

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం॥ వైశాఖ బ॥ ౧౨ బుధవారము 1-6-32 { సంచిక ౮

బొంబాయి అల్లరులు శాంతించుట

సేటు మిథాగారు నిరాహారవ్రతమును వర్జించుట

బొంబాయి, మే ౨౮.—

అల్లరుల నిమిత్తము నిరాహారదీక్షను బూనిన సేటు అబ్దులగఫారాను మిథాగారు హేడవ రోజున నిరాహారవ్రతమును వర్జించి హిందువులకును మహమ్మదీయులకును విజ్ఞప్తిని ప్రకటించిరి. అవమానకరమగు స్త్రీపకరణము నింతటితో ముగింపవలెనని కోరిరి.

నేడు చాల శాంతముగా నున్నది. సైనికదళములను పంపివేసిరి. కొద్దిమందిని గల దళములుగా నచటనచట నుంచిరి.

హిందూ మహమ్మదీయ నాయకులు చాల శ్రద్ధగా ప్రతి మార్కెట్టునకు వెళ్లి బోధించుచున్నారు.

చిల్లర వస్తువుల ధరలు రెట్టింపుగా పెరిగిపోయినవి. అందువలన బీదవారు చాల కష్టపడుచున్నారు.

దుష్థితిలోనున్న హిందువులకు సహాయనిధి నేర్పరుచుటను గూర్చి హిందూ ప్రముఖులు ప్రత్యేకముగా సమావేశమై ఆలోచించిరి.

పారెలురోడులో కాలా చౌకీలో కొందరు హిందువులు ఒక మహమ్మదీయుని పొడచిరి. అతనిని వైద్యశాలకు గొనిపోయిరి.

మాధవ బాగులో రెండువిగ్రహముల నెవరో పగుల గొట్టిరను వదంతి బయలుదేరగానే మరల నగరమున సంక్షోభము కలిగినది. ఆ స్థలమును మూసివేయవలెనని మేజిస్ట్రేటు యిదివరకు ఆజ్ఞాపించియుండెను. సర్ వసంతరావు దభోల్కరు లాల్జీ నారాయణజీ, సర్ పురుషోత్తమదాసుగార్లు మున్నగు నాయకులు పోలీసు కమీషనరుతో మాట్లాడిరి. అల్లరులు అధికమగునని పోలీసు ఆఫీసరులలో నొకహిందువు ఆ విగ్రహములను భద్రపరచెను. వాటిని మరల విచ్చివేసెదము, అని కమీషనరు తెలిపెను

ఈచర్యను హిందూ నాయకులు తీవ్రముగా నిరసించిరి,

కత్తిపట్టుకొని దిరిగినందులకు అబ్బాల కరుణమునద్దీను అనువతనికి ౧౦ మాసములు జుల్మానా లేక వారమురోజులు కఠినశిక్ష వేయబడెను.

కామాటిపురమున కిరననాయులు నన్ను నొకహిందువును ఒక మహమ్మదీయుడు కొట్టెను.

నేడు చాల దుకాణములు తెరువబడెను. షేరుబజారు మున్నగునవిగూడ తెరువబడెను. మిల్లులన్నియును పనిచేయుచున్నవి. ధాన్యముల మార్కెటును వెంటనే తెరువనిచో ప్రజలకు తిండిదొరకదని తెలుపబడెను,

పట్టల మార్కెట్టు నింకను తెరువలేదు నష్టపడినవారికి సహాయమును చేయుటకు చాల కృషిజరుగుచున్నది,

పండిత జవహర్‌లాలు నెహ్రూగారి అనారోగ్యము

డేరాడూనుకు మార్పుట

కాన్పూరు, మే ౨౮:—

పండిత జవహర్‌లాలు నెహ్రూగారికి కొద్దిగా జ్వరము వచ్చుచున్నది. ఆయనను డేరాడూనుకు మార్చిరి.

గోవింద వల్లభ పంతులుగారు తుంటి నొప్పిచే బాధపడుచున్నారు.

వంగరాష్ట్రమునం దంతటను తుపాను వర్షము

కలకత్తాలో రాత్రినుండి విస్తారముగా వర్షించుచు

కలకత్తా, మే ౨౮:—

క్రిందటి రాత్రినుండి తెరపిలేకుండ తుపాను వర్షము కురియుచుండెను. రోడ్లు జలమయమైనవి. రాకపోక లాగిపోయెను. రాష్ట్రమునం దంతటను తుపానువర్షము వ్యాపించినటు వార్తలు తెలియుచున్నవి.

బి. జి హార్నిమనుగారు యిండియామంత్రికి తంతివార్త నంపుట

రాజకీయేతర నేరములకు గూడ పత్రికలనుండి ధరావతును కోరుట అక్రమము

బొంబాయి, మే ౨౮:—

"బొంబాయిలో జరిగిన అల్లరులను అణచు విషయమున దొరతనమువారు సరియైన యేర్పాటులను చేయలేదనినేను వ్రాసిన వ్యాసము బొంబాయి క్రానికలు పత్రికలో ప్రకటింప బడినందులకు దొరతనమువారు ఆర్డినెన్సుక్రింద రెట్టింపు ధరావతును కోరిరి. ఈ ఆర్డినెన్సు సత్యాగ్రహము కొరకు మాత్రము చేయబడెను ఆర్డినెన్సును యితుల దుర్వినియోగము చేయగూడదని మీరు ఆజ్ఞాపించనిచో పత్రికాధిపతులు మెట్టినిరంకుశ చర్యలను గూడ ఆక్షేపించుటకు వీలులేకుండ పోవును అని యిటీవల బొంబాయి హైకోర్టు వారిచ్చిన తీర్పువలననే స్పష్టమగుచున్నది. పత్రికలు దౌర్జన్యమును హత్యలను ప్రోత్సాహపరుప కుండుటకు మాత్రమే చర్య జరుపబడునని మీరు ఫిబ్రవరి ౨ వ తేదీని తెలిపియుంటిరి. "అని హార్నిమను గారు హోరుగారికి తంతివార్త నంపిరి.

౪౭ వ కాంగ్రెసు దినము

లాహోరులో ఊరేగింపు అరెస్టులు

లాహోరు, మే ౨౮:—

నేడు మధ్యాహ్నము శ్రీ రాంగార నాయకత్వముక్రింద గొప్ప ఊరేగింపు బయలుదేరినది. చాలమంది ప్రజలు పాల్గొనిరి. అనార్కలీవద్ద పోలీసువారు నిరోధించి జాతీయ పతాకమును గాంధీగారి పటమును తీసుకొనిరి. ఆయిదుగురిని అరెస్టు చేసిరి. ఢిల్లీలో ఆమోదింపబడిన తీర్మానముల ప్రతులను కాంగ్రెసువారందరికిని పంచిపెట్టిరి, వాటినిగూర్చి వివరించిరి,

సన్‌లైఫు అస్యూరెన్సు కంపెనీ ఆఫ్‌కనడా

౧౯౩౧ సంవత్సర నివేదిక

అమలులోనున్న అస్యూరెన్సులు	...	రు [illegible]
చెల్లింపవలసిన క్రొత్త అస్యూరెన్సులు	..	,, [illegible]
మొత్తపు రాబడి	...	,, [illegible]
మొత్తము వ్యయము	...	,, [illegible]
పాలసీదార్లకు చెల్లింపు లాభములు (౧౯౩౧)	...	,, [illegible]
ఈ అస్యూరెన్సు ప్రారంభించినది మొదలు పాలసీదార్లకు పేమెంట్లు, లాభములు		[illegible]
అధికము, సంభావ్యాని, రిజర్వ్	..	[illegible]
మొత్తము అప్పులు	..	
చెల్లించిన కాపిటల్ (స్టాకుతోసహ)	..	[illegible]
అస్సెట్సు (౧౯౩౧ డిసెంబరు ౧౩౧)	..	[illegible]
ఫండ్సు	...	[illegible]

సంవత్సర వ్యాపార ఫలితములు

"......గడచిన సంవత్సరములో బాగుగా జరిగెనని చెప్పుటకు మీరు సమ్మతించెదరని తలచెదను.

"రు [illegible] ల క్రొత్త అస్యూరెన్సులు, అమలులోనుండు మొత్తము రు [illegible] లు యీ సంఖ్యల నెక్కువగా నొక్కి చెప్ప వలసిన యగత్యములేదు"

"మా నవీన వ్యాపార వ్యాప్తి మిగుల శ్రద్ధ దాయకమైనది. కనడాను [illegible] లు, యునైటెడ్ స్టేట్సును [illegible] లు, గ్రేటు బ్రిటను [illegible] లు, ప్రపంచములోని మిగత దేశముల లో [illegible] లు జమచేసెను.

"మా మరణములలో చాల అనుభవము కలదు గాన పోయిన సంవత్సరముకంటె యీ సంవత్సరము లాభదాయకముగ నున్నది. [illegible] లో [illegible] కి [illegible] క్లెయిము లుండెను. ఈ సంవత్సరము [illegible] కి [illegible] క్లెయిము లు మాత్రమే గలవు."

"౧౯౩౧ సంవత్సరము అనగా మేము వ్యాపారమును ప్రారంభించినది లగాయతు లాభముల క్రింద మేము చెల్లించిన మొత్తములు రు [illegible] లు, గడచిన ఒక సంవత్సరములో మేము చెల్లించిన మొత్తములు రు [illegible] లు, [illegible] సంవత్సరములోని మొత్తము అస్యూరెన్సులకంటె పై మొత్తము హెచ్చుగా యేర్పడినది మా కంపెనీ చేయుచున్న ప్రజాసేవకు మేమెంతయు సంతసించుచున్నాము.

"గడచిన సంవత్సరములో లైఫు అస్యూరెన్సు యింతకుముందెన్నడును చూడనటువంటి పరీక్షావస్థ యందుండుట సక్లేర్పడెను. అసందిగ్ధ పరీక్షలో జయప్రదముగా నిలువగలిగెను. యూరపు ఖండమునందొక లైఫు అస్యూరెన్సు కంపెనీయైనను మూతపడకుండుట, ప్రాసి యుంచ దగిన విషయము. కనడా రాష్ట్రములో లైసెన్సుపొందిన యొక్క కంపెనీయైనను, ఆర్థికదుస్థితికిలోను గాకుండుట ప్రసంశనీయమని సగర్వముతో చెప్పగలము."

"అప్పులపైన, కాపిటల్ స్టాకుపైన, అధికము గానుండు రు [illegible] లు గాక, తాకట్టులలోను, ఎస్టేటు పెట్టుబడులలోను లెక్కలకు మాకు కంట్రిజెన్సీ రిజర్వు రు [illegible] యు కలదు. గడచిన సంవత్సరము వలెనే, యీ సంవత్సరము కూడా మా రిజర్వులను, దృఢమైన ఆధారముచే అంచనా వేసితిమి. మా పెట్టుబడులు అమెరికా కరెన్సీలో చెల్లబడుట వలనను మా పెట్టుబడులన్నియు అమెరికా కరెన్సీలోనే యుండుట వలనను, అమెరికా ఫండులపైన ప్రిమియం తీసికొనక, అన్నియు సమముగా భావించుచున్నాము. ఇతర కరెన్సీలలో మాకు గుత్తగానున్న ప్రస్తుత మారకపు రేటు ప్రకారము అప్పులకు కూడా కావలసిన దానికంటె యెక్కువగా చేర్చుకొనుచున్నాము."

"యునైటెడ్ స్టేట్సులోకి, ఇన్సూరెన్సు కమీషనర్ల జాతీయ సంఘపద్ధతుల నవలంబించిన కంపెనీలవలెనే మా కంపెనీయొక్క స్థానములయొక్క విలువను, ఇన్సూరెన్సు రాష్ట్రీయ శాఖవారిచే నిర్ణయింపబడెను.

"క్రొత్త పెట్టుబడులలో యెక్కువ గ్రేడ్ బాండుల సహాయము మొనరి నితిమి. వాటిమూలదవచ్చు లాభములు ఆశక్ష్యాయకము,"

"పాలసీదార్లకు లాభములు చెల్లింపనివిగాని, నియమించినవిగాని, మొత్తము రు [illegible] లు లేక సంవత్సర మొత్తపు రాబడియములోని ప్రియమును [illegible] కంటె హెచ్చని చెప్పవచ్చును, పై సంఖ్యల వలన, యీ నివేదిక, చాలా బాగున్నది."

"జరుగనున్న దేమి? ఆర్థికదుస్థితి యెల్లకాలము నుండునని యెవరు నమ్మెదరు? మార్పులెప్పుడు కలుగునది ప్రస్తుతం చెప్పుటకు వీలుకాదుగాని, యీ ఖండములోగల, సామాన్య అనుకూలముల వలనను, ప్రజలయొక్క ధనములవలనను, వారియొక్క మేధాశక్తి వలనను, పాటుపడుట వలనను, వ్యాపారవృద్ధి గలుగక తప్పదు. మంచి ఉత్పత్తి దశ దేశమునకు గలిగినపుడు, మా కంపెనీకంటె, యే కంపెనీ, లాభములను నెక్కువగా పంపిణీ చేయజాలదు."

(సాంవత్సరిక సభలో అధ్యక్షుని ఉపన్యాసమునుండి పేర్కొనబడినవి.)

అరువదినొక పండ్లనుంచి జరుగుచున్నది.

సన్‌లైఫు. అస్యూరెన్సు కంపెనీ ఆఫ్ కనడా

మాటవ్యాఖ్యానా

బాగ్ ఆమా

(Public gardens)

మనపట్టణమగు హైదరాబాదు నగరమునందు సుమారు ౫ లక్షలజను లున్నారు. కాని వీరికి ఆరోగ్యముకొరకై విహరించుటకు తగినన్ని వనములు లేవు. అట్లున్న వనములయందు సౌకర్యములంతగా లేవు.

ఇప్పుడు మన పట్టణములోనుండు అన్ని వనములకన్న గొప్పదియగు బాగ్ ఆమా (Public gardens) ను గురించి కొంత వ్రాయవలసియున్నది. దీనిని రాత్రిగూడ తెరచియుంచరు. ముదిమించినవని యెట్లన అందరును దీనియందు పగలు మాత్రమే తిరుగుటకు అనుకూలపడదు. కాబట్టి రాత్రులందు గూడ ఎందరో దీనియందు (ముఖ్యముగా విద్యార్థులు) తిరుగుచుండుట జరుగుచుండును కాబట్టి వారి కొరకు కొన్ని సౌకర్యముల నేర్పాటుచేయుట సర్కారువారి విధియైయున్నది. ఇక్కడ రాత్రులందు దీపములుండవు, అందుచేత త్రోవలయందు గూడ పాములుండిన కనుగొనుట బహుకష్టము. కాబట్టి ఇకనను సర్కారువారు బాగ్ ఆమాయందు తప్పకరాత్రులందు దీపములు పెట్టెదరని నమ్ముచున్నాము. రెండవవిషయము గూడ గ్రహింపవలసియున్నది. ఆ వనము యొక్క సకూర్చుండుటకు తగినన్ని బెంచీలు లేవు. ఇందుమూలమున ప్రతిసంవత్సరము బాగునుండి పెద్దవచ్చిన మైదానము, అది ఏమి చిత్రమో కాని యీసంవత్సరము ఇదివరకుకంటె చిన్నదైయున్నది. కాబట్టి యికముందైనను సర్కారువారు తగినన్ని కొన్ని వచ్చికబయళ్లను తయారుచేసి పెట్టెదరని నమ్ముచున్నాము.

మద్రాసునందలి బీచియందు ప్రజల సౌకర్యార్థమై రేడియోపెట్టి ప్రజలకెంతయో ఆనందమును కలిగించుచుండిరని వినుచున్నాము. మన బాగ్ ఆమానందు గూడనట్లనే రేడియో (Radio) పెట్టి ఏల ప్రజలకు ఆనందము గలిగింపగూడదు? కాబట్టి యీవిషయమై బాగ్ ఆమా అధికారులు శ్రద్ధపుచ్చుకొనియెదరని నమ్ముచున్నాము.

ఇంకొక ముఖ్యమైన విషయమునుగూడ యీ అధికారులు గమనింపవలసియున్నది. ఇక్కడ త్రాగుటకుమంచి కొళాయిలు (నల్లాలు) కనబడవు. అక్కడక్కడ నున్న చలివేంద్రములలో నీళ్లు త్రాగుటకు మిక్కిలి అసహ్యముగా నుండును. కాబట్టి ఎండకాలమునందు నీళ్లు బాగుగ దొరకక అక్కడికిపోయినవారు తిరుగుచు తిరిగిరావలసి యుండును. కనుక బాగ్ ఆమా అధికారులు తక్షణమే యీకష్టమును తొలగించెదరని నమ్ముచున్నాము.

ఇట్లు
పట్టణవాసి శ్రేయోభిలాషి.

(శ్రీవారు ఈ లేఖను పత్రికలో ప్రకటించుటకు అభ్యంతరమున్న నో వాపసు పంపించ ప్రార్థితులు యం వి భాగ్యరెడ్డి)

ఆదిహిందువుల పరిస్థితులు

హైదరాబాదు రాష్ట్రమున యీయాదిహిందువుల స్థితిగతులు బాగుగాయున్నవి. మాల మాదిగల వైషమ్యములు పెంచుటకు ప్రయత్నించిన ప్రేరకుల దుర్మార్గము బయలుపడినది. సిగ్గుచే తలలు వంచుకొనుచున్నారు. శ్రీ భాగ్యరెడ్డివర్మగారు రాజకీయ విషయములలో ఈరాష్ట్రమున (అంబేడ్కరు గారు) మహాత్ముల వాదిని తిరస్కరించుట వలన వారిని విరసించినవారలలో నొకరు. ఆదిద్రావిడ విద్యాసమితియను పేర గొప్పసంఘము స్థాపించి కొన్ని పాఠశాలలు నిర్వహించుచున్నట్లు తెలిసినది. దీనికి కార్యదర్శి దేవీదయాల్ అను ఉత్తరహిందూస్థాన ఫిరోజ్‌పూరునుండి రప్పించబడినవారు కార్యనిర్వాహక వర్గముతో పనిచేయుచున్నట్లు, ఢిల్లీ ప్రాచీన భారతి పత్రికలో వారి పటములు ప్రకటించబడినవి. దీనిని ప్రచురించుచు ౩౫ సంవత్సరముల నుండి యున్నారు. ఈరాష్ట్రము యెవరిమ్మతమున్నది తెలియుటలేదు. ఈ ప్రాంతమున గత ౫౦ సంవత్సరములనుండి నిరంతరము ఆదిహిందువుల యభివృద్ధికై పాటుబడుచున్న ఆదిమాంధ్రులు, అపూర్వ విశాలవేశ పరులగు కొందరు వైదిక బ్రాహ్మణులు, మరియు స్వార్థపరులగు కొందరు బ్రాహ్మణేతరులచే నణగద్రొక్కబడిరి. ఈసంస్థకు సంబంధించిన దేవీదయాల్‌గారు తమ ప్రచారమును విరివిగ సాగించుచున్నారు. త్వరలోనే దీని ఫలితము హిందూసమాజ మనుభవించక తప్పదు. ఆదిహిందూ సేవాసమితి వారి ఆధీనములోనున్న ౫౦ పాఠశాలలలోను ౩౦ పాఠశాలలు మూయవేయబడినవి కారణము గవర్నమెంటువారి నిస్సహాయత్వమే! ఈప్రాంతము నిటీవల యాదిహిందువులకు దగ్గర నాయకులు లేకపోవుటకు బ్రాహ్మణ కుట్రదారులకు ముఖ్యకారణమని తెలియుచున్నది. సికింద్రాబాదు నాయమ్మ యొకరికి వారే యనుట్లు నాలుగు చీలికలేర్పడి ఒకరిని మించి మరొకరు వర్థిలుచున్నారు. ఇటీవల స్పెషలు ఆఫీసరుగారు ఒకరిద స్వజాతీయుని భార్యను అపహరించి, ఆ నందున సంఘాధికారం బహిష్కృతులై స్వకీయాభివృద్ధి గాంచుచున్నారని వినుచున్నాము.

ఇట్లు
ఆదిహిందూ సంఘ శ్రేయోభిలాషి.

మ॥ రా. గోలకొండపత్రికాధిపత్యాగారికి

పత్రికాముఖమున ప్రజల విశేషదనుబుపకాడులచేత కథలులేక భక్తకథలులో యున్న నీరిక్షలోని నా లఘు పంక్తి యందు "శ్రోతృల పై న్యాయముగా నేరమారోపించి" యని ప్రచురింప బడినది అంతియేకాక, పోలీసువారు కోమట్లందరిపై నేరమారోపింపలేదు, బూటకపుచందా చెప్పుడు కోమట్లపై నేరమారోపించి అందరిని శిక్షింపగోరిరి. కావున వారి లేఖను పత్రికయందు ప్రచురించిన తప్పు అభిప్రాయము తొలగును.

ఇట్లు
విలేఖరి.

తిరుచ్చెందూరు కావడి ఉత్సవము

ఒకభక్తుని బతికియున్న త్రాచుపామును తీసికొనివెళ్లుట

తిన్నవెల్లి, ఈ ౩౦:—

సుప్రసిద్ధమగు విశాల ఉత్సవము తిరుచెందూరు దేవాలయమువద్ద యీనెల ౧౧వ తేది గురువారమునాడు జయప్రదముగా జరిగినది. చాలమంది కావడులను తెచ్చి సమర్పించిరి. మధురలో నొకమంచేపలకావడిని తీసికొని వెళ్లవలెనను, గాని త్రాచుపాము కావడిని తీసికొని రావలెను. అని వారికి కలలో స్వామి తెలిపెను. అతనికేమియును తోచక అది యెట్లు సాధ్యమగునని విచారించుచుండగా మరియొక నాడు కలలో స్వామికనబడి "నీవు పెనుగొండ కొండకు వెళ్లుము. అచట నొక త్రాచుపాము నుండును అట్లతో నీ కోరిక నెరవేరును" అని చెప్పెను. అంతట నా భక్తుడును అతని భార్యయును గాఢభక్తితో కావడి పట్టుకొని ౧౦వ తేదీ బుధవారమునాడు సాయంకాలము నకు ప్రయాణమయి గుడి చేరిరి. ఈసంగతి అక్కడివారందరికి తెలిసినందున చాలమంది ప్రజలు చేరి వారి కావడిని చెట్టుకొట్టుటకు తిరుగుచుండిరి. గాని కొండలకు చాల అంతమైన అడుగునకు త్రాచుపాము చెట్టువద్దనుండి మెల్లగా ప్రాకుచు బయలుదేరివచ్చి కావడివద్ద నిలువబడెను. అతడు స్నానము చేయుటకు సముద్రమునకు వెళ్లెను. ఆపాము చెంబులో నొకతోకలో దూరెను. అతడు స్నానము చేసివచ్చి కావడి చెంబుమూతను తెరచెను గాని పాము కదలలేదు. అంతట నతడు సాహసించి ఆపామును చేతితో పట్టుకొని చెంబులో పెట్టి పైన బట్టకప్పి తిరుచ్చెందూరుకు బయలుదేరెను. అతనివెంట చాలమంది ప్రజలుగూడ బయలుదేరిరి. అతడు దేవాలయమువద్ద చెంబుమూత తీయగా ఆపాము ప్రాకివచ్చి దేవాలయము గోపురముపైకి పోయెను. అది మరల కనబడలేదు" అని అతనివెంట నచటికి వచ్చి స్వయముగా చూచినవారొకరు వ్రాసిరి.

(హిందు)

నాగపూరు జైలులోని బి తరగతి శ్రీ ఖైదీలకు అసౌకర్యము

మాటలకు వచ్చినవారితో యుపభాషలో గూడా మాట్లాడవలసి వచ్చుట

అకోలా, మే ౩౦:—

నాగపూరు జైలులోని బి తరగతి శ్రీ ఖైదీలను చూచుటకువచ్చు వారితో వారు మాట్లాడుకొనుటకు తీర్మానించుకొన్నట్లు నిశ్చయముగా తెలియుచున్నది. దీనికి కారణము యుపభాషలో మాట్లాడ సంభాషింపవలసి వచ్చుటయే. బి తరగతి శ్రీ ఖైదీలందరు దీనికి సమ్మతించిరి. శ్రీయుతులు దుర్గాబాల్ జోషి, మనోహాల్ కోరహాటకరుగార్లకిట్టి యమర్యాద లభించినది.

మహారాష్ట్రవాడీ వార్తలు

"విజాపు విజయ్" నుండి

పర్భని

రైలు స్టేషనునకు సమీపమున రోడ్డుకు అంటి కర్రోడ్గిరి, దివాని, అదాలతుల కై కట్టిన యిండ్లయందు తాలూకాదారు కచేరి హద్దులో ఒకచిన్న తోటడి (గది) యందొక సంవత్సరమునుండి నమాజుచదువుట ఆరంభమైనది. ఈతోటడికి పైన రేకుల క్రిందతికికెలు. అంతే దీనికి అరా అనగు ల దూరమున శివదయాలు తోటలో హనుమంతుని గుడికలదు. చుట్టుపట్టుల హిందువుల దేవళములు దుకాణములు ఉన్నవి. ఇచ్చట క్రమేణ ఈగది మసీదుగా మారునని భయముతోచుచున్నది. ఇదిజరగగానే పోట్లాటలు, ఊరేగింపులు, బాజాలకు ఆటంకములు, ఆరంభమగునేమో కనుక ఇచ్చటమసీదు కట్టుట కనుజ్ఞ యియ్యకుండిన మంచిదని ప్రభుత్వమువారికి హిందువులు విజ్ఞప్తి నంపుకొని యున్నారు.

ఔరంగాబాదు

౧. ప్రతిసంవత్సరము వలెనే సిటీస్కూలు పరీక్షలు కాన వచ్చుచున్నది. శ్రీ సరస్వతీభవనము. అనుపాఠశాలలోని ఉపాధ్యాయుల జీతముల కొరకు (ఇమాదినియామము, ల ప్రకారము సగము సహాయ ద్రవ్యము యిప్పించవలసినదని ప్రభుత్వమునకు కనికోరగా "మవాజనా (బజెటు) లో గుంజాయిష లేదు", అనిజవాబు వచ్చినది శ్రీ శారదా మందిరము" అనుబాలికా పాఠశాలనుండి ఈసంవత్సరము కొందరు బాలికలు అప్పర్ ప్రైమరీ పరీక్షకు పంపబడిరి. కాని వారినుండి మూడురూపాయలకు బదులు అయిదు రూపాయిల చొప్పున ఫీసు తీసికొనిరి. ఈ పాఠశాల ప్రభుత్వము వారివలన అంగీకరింపబడినది (Recognized) ఇప్పుడుపొందినది. కనుక మూడు రూపాయిలు తీసికొనుట అవసరమని పాఠశాలాధికారులు వ్రాసికొనిరి. కాని వారివిన్నపము అరణ్యరోదనమయ్యెను. సదరు మొహతెమిము సాలీమాతు గారు అయిదురూపాయలు చెల్లింపించిరి. శ్రీ సరస్వతీభవనము అను పాఠశాలకొరకు కొంతసామాను బయటినుండి తెప్పించబడినది బాటేహాకూమతుయొక్క హుకుముననుబట్టి ఇట్టిసామానుకు కరోడ్గిరిమహసూలు తీసికొనకూడదు. ఈపాఠశాల సర్కారువారిచే అంగీకరింపబడినదనియు ఇప్పటికి కలదనియు దాఖలాహ్మాతెను కర్రోడ్గిరిలో చూపవలెను. ఇటిదాఖలా యిప్పించవలసినదని రెండుమారులు వ్రాసినను నిరుపయోగమైనది

ఆలంద్

ఇచ్చటి గొల్లవారు ఈ సంవత్సరము పీర్లపండుగలో గుమ్మటములు మోయలేదనియు, పీర్లకు పండుగను నైవేద్యములు పెట్ట లేదనియు, కొందరు ముసల్మానులు వారిపై ఆగ్రహమూనిరి. పర్యవసానముమనగా గొల్లవారి దేవాలయములో ని విగ్రహము పగిలిపోయినది. వారిస్త్రీలపైన ఏదోదాడిచేసినటు తెలియుచున్నది. వారిని బావులలోని నీళ్లుతీసికొనవద్దని బెదరింపు జరుగుచున్నది. ఈ విషయములు ప్రభుత్వాధికారుల దృష్టికి రాదగియున్నది. ఈగ్రామము హాయిగా యిలాకాగనది.

ఇచ్చటహనుమంతునిది యనుమన రథముకలదు ౧౦, ౧౫ సంవత్సరములనుండి రథోత్సవము ఆగియుండెను కాని ఈ సంవత్సరము ప్రభువుగారి ఆజ్ఞానుసారము సాగిరంభింపబడి చక్కగా జరిగినది పోలీసు ఏర్పాటులు అసందర్భమున బాగుగానుండెను.

మహబూబాబాదు

ఇచ్చటి పెద్ద భూదిగయగు శ్రీ పొరగల్ల సర్వయగారు ఆంధ్రజన కేంద్రసంఘ కార్యదర్శి పేర ఈక్రింది విధముగా ఉత్తరము వ్రాసికొని యున్నారు

అయ్యా!

ఈ ప్రాంతములందు మాకుకలుగుచుండెడు అష్టకష్టములు మనవి చేయుటకు మాకు దుఃఖము కలుగుచున్నది. మీయొద్దకుమేము రావలయునంటే కడుబీదవారలము.

అయినను మాకుపలువిధముల తలపెద్దలతోను పలుకుబడులతోను, మాస్థానము అప్పుడప్పుడు మాకు సహాయము చేయుచుండెను మన్నీలవిజయ ధ్వజము ను పీసరిపీరన్న పంతులు గారికి యీపత్రికలూరివి ప్రచారము సల్పుటకుగాను మీరందరు నొకసారి శ్రీ శివపట్టణమున దు సమావేశమై భిన్నజాత్యుద్ధరణ చేయుగలరు ఇందుతో బాటు కోశమునవి పత్రము అహంభవీయ జాత్యున్నతి పక్షాన్యమువగా రికివంపుకున్నాము. వారునుమీరు నుకలిసిమాకు కావలసిన సదుపాయములు యేర్పాటు చేయగలరు. ప్రస్తుతము మా "వెట్టిచాకిరి" విషయమైన గ్రంథముల కొరకు రు. ౦-౩-౦ పోస్టుటిక్కెటు పంపించుచున్నాము ముట్టమామకొని మాకుగ్రంథముల పంపించగలరు. మీ గ్రంథముల విషయమున ఎదురు చూచుచున్నాము"

పై గ్రంథములు వెంటనే పంపబడినవి

కేంద్రసంఘ కార్యదర్శులు.

వంగరాష్ట్రమున తుపాను నష్టము

మలబారులో గూడ తుపాను వలన నష్టము కలుగుట

కలకత్తా, మే ౧౫:—

వంగరాష్ట్రమందంతటను తుపానువలన చాల నష్టము తటస్థించెను. పంటలకొలది ప్రజలకు నిలువనీడ లేకుండపోయినది. ప్రతియింటికిని ఏదో కొంత నష్టముకలిగియే యుండెను. ప్రాణనష్టములేదు.

నిన్నరాత్రి కల్లికోటలో తీవ్రమగు తుపానుగలిరేగినది చాలనష్టముకలిగినది

పతిరూపలంలో నొకయింటిలో భార్యాభర్తలు పిల్లలతో గాఢనిద్రలో నుండిరి. తుపానుగాలి ధ్వనిచే భార్యాభర్తలకు మెలకువ వచ్చెను అంతట వారిద్దరు యేమిజరుగు చున్నదో చూతమను నుద్దేశముతో బయటికి వెళ్లిరి. వెంటనే పెద్దవృక్షమొకటి యింటిమీద పడెను. గోడ యిమట్టివగుటచే, యిల్లుకూలి పోయెను. లోపలనున్న పిల్లలునలుగురను చనిపోయిరి,

మనియుంకరలోకూడ కొంతజననష్టము కలిగినట్లు తెలియవచ్చుచున్నది, ఉత్తరమున తెలచ్చేరి నుండి దక్షిణమున భామనేసరయిమవరకు తుపానునష్టముకలిగినది. ఇక్క డకు వార్తలలో తెలియ వచ్చునష్టముకంటె అసలునష్టము చాలయెక్కువగా నుండియుండును.

హిందూదేశపుభావి ప్రభువులు

ఇంగ్లాండులోని హిందూదేశపుయువకులు స్వాతంత్ర్యముకోరుట

లండన్ మే ౧౭.

నూతనముగా నెలకొల్పబడిన హిందూదేశపు స్వదేశీ కాంగ్రెసుసంఘము గాంధీ ప్రాశస్త్యే స్వతంత్రకార్మికసంఘము యీసంఘముల అధ్యక్షతమున వీరాస్వామి రెస్టారెంటులో నొకవిందుజరిగెను ఇప్పుడు చెరసాలలోనున్న ౧౫,౦౦౦ కాంగ్రెసుప్రజలను గౌరవించుచు వారిదీవెనలు పంపుటకు తీర్మానించిరి.

స్వాతంత్ర్యమును సంపాదించుటకంతయు హిందూదేశీయులకు తోడ్పడవలసినదని మరియొకతీర్మానము నుపపాదించిరి.

ఫెన్నరుబ్రాక్వేగారి భావిసూచన

ప్రస్తుతం కాంగ్రెసు నొక్క అణగిన సంస్థగానున్నప్పటికిని భావికాలములో ఇండియా ప్రభుత్వాధికారిగా నేర్పడుటకు ఇండియా బ్రిటిషు ప్రభుత్వముకాక కావాసంఘములయునని ఫెన్నరు బ్రాక్వేగారు తమఅధ్యక్షుపదవినందు పలికిరి.

మెక్ గవరన్ గారు పార్లమెంటులోని స్వాతంత్ర్యకార్మికసంఘము తరపున హిందూదేశపు కాంగ్రెసుయుద్ధములో తాము చేయగలంత సహాయము చేసెదమని చెప్పిరి, డాక్టరు జోసఫ్ కుక్ గారు తమప్రజల తరపున దీవెనలర్పించిరి నార్వేదేశస్థుడు డాక్టరు బాటాయగారు గూడా ఆఫ్రికా కారుమీన దేశప్రజల దీవెనలర్పించెను.

దారిద్ర్యము నొందనున్నది

ఇండియాదేశపు రాజకీయ తీవ్రపలుకునప్పుడు ఇండియాలో అంతటను శాంతియున్నదని ఉన్న నిజము చెప్పుటకేల అని దివానుచమన్‌లాలుగారి ఆ విందులో చెప్పిరి. ఇండియా ఆర్థికస్థితిని దెబ్బతియ ఇండియాదేశపు రాజమంత్రికి సత్యముమదెవపత్రేదు నిజముగా హిందూదేశము దారిద్ర్యమునొందనున్నదని గంభీరముగా పలికిరి.

ఆలోచింపనవసరములేని ప్రశంస

ప్రస్తుతపు పరిస్థితులలో ఫెడరేషన్ ఆలోచింపనవసరములేదని పలికినయని నేమతిలచెనను బ్రిటిషు యిండియాలో అధికారము గలిగినపిమ్మట అఖిలభారత ఫెడరేషన్ విషయమై నొకసంఘమేర్పడి ఆలోచించెదరు, అనిపలికిరి.

లాహోరులో హిందూ మహమ్మదీయ కొట్లాటలు

ఒక హత్య కేసులో తీర్పు

లాహోరు, మే ౧౯:—

ఇటీవల జరిగిన హిందూ మహమ్మదీయ కొట్లాటలో హత్య చేసినందులకు కుశాలచందు రోషనులాలుగార్లపైనను తేబడిన కేసు నేడు విచారణ జరిగినది. సెషన్సుకు పంపబడెను.

ఢిల్లీ కాంగ్రెస్ రోజు, జరుపవలెనని కరపత్రములు

కాన్పూరు, మే౧౪:—

ఢిల్లీ కాంగ్రెస రోజు స్మారకముగా హరతాళము చేయవలెననియు, సభలు జరుపవలెననియు, ఊరేగింపులు చేయవలెననియు ఈనగరము నందలి కాంగ్రెసువాదులు సైక్లోస్టైలు కరపత్రములను పంచిపెట్టిరి. హిందూదుకాణదారులు హరతాళము జరుపుచున్నారు.

గోలకొండ పత్రిక
అంగీరస నామ సం॥ వైశాఖ బ॥ ౧౨
బుధవారము

మహంతుల మొఱ

మహంతులనిన మామూలివారు కారట. ఇంతవరకు బీదలకే కష్టములుండవచ్చునని జనులు భావించెడివారు. ఇప్పటి కథ చూచిన గొప్ప వీరాగ్రపతులు కూడ తమ వీరములను జలింపకుండగా వారిని పట్టుటలో ముప్పతిప్పలు పడుచున్నట్లు బోధయగుచున్నది. ఈ మహంతులిన్నాళ్లలో యోపిక పట్టకొని తమ భావములకు కళ్లెములు పెట్టి యుంచినట్లున్నది. తుదకు ఇక పట్టజాలక తమ యభిప్రాయములను ప్రభుత్వమువారితో వెలిబుచ్చినారు. వారు తమ రాజభక్తి నిరూపించి సశాస్త్రీయముగా నిరూపించియున్నారు. నాని పూర్ప్వ వీపతీ యనినారు. భగవద్గీతను గూడ నుదహరించినారు. వారింత శ్రమపడ నవసరము లేదు. వారి రాజభక్తి కిసందేహముండునా? నాకేయక సల యీ రాష్ట్రములో హిందువులలోగాని ముసల్మానులలోగాని క్రైస్తవ సిక్కు పార్సీ యహూదీ సంఘములలోగాని నెవ్వరైనను రాజభక్తి లేనివారు లేరని మేము విశ్వసించుచున్నాము. ఈ రాష్ట్రము నేడేకాదు, ఆసఫ్‌జా కాలమునుండి ప్రభుభక్తికా దర్శప్రాయమైనట్టిది. ప్రకృత పరిస్థితులలో మన పూజ్యులైన ప్రభువుగారికి తమ ప్రజలపై యెంత ప్రేమకలదో యంత ప్రేమయు, భక్తియు, విశ్వాసమును, పూజనాభావమును శ్రీవారి ప్రజలందు శ్రీవారియెడ కలదని చెప్పుటలో మే మావంతేయు క్షణమాత్రమేని సందేహింపము.

ఇక తక్కిన విషయములు మాత్రము మాకు సరిగా బోధకాలేదు. ఈ మహంతులు తమ రాజకీయముతో నేమియు సంబంధము లేదని రాజకీయమంత్రితోడనే తెలుపుకొని యున్నారు. మన దురదృష్టముచేతనో యదృష్టముచేతనో రాజకీయశబ్ద నిర్వచనమును ప్రజా నాయకులుగాని ప్రభుత్వమువారుగాని యిదివరలో పలుమారులు ప్రార్థింపబడినను చేసినవారు కారు. అయితే యీ మహంతులకు రాజకీయమన నేమియో తెలిసినట్లున్నది. లేకున్న మాకు సంబంధము లేదనియు నట్టి రాజకీయములు రాజ్యక్షేమమునకు భంగకరములని తెలిపియున్నారు కాని వీరును రాజకీయమన నేమియో తెలుపరైరి

ఇంత్తవరకు [illegible] వలన ప్రజలు [illegible] అనేక సభలందు ప్రజలు తెలిపి యున్నారు. మహంతులకు గూడ [illegible] మతి సంబంధము గు సభలకును, నుపన్యాసములకును నడ్డువచ్చు కష్టపు మరతులు, రాష్ట్రమునకును ప్రజలశాంతి భంగమును కలిగించుచున్నవని తెలిపినారు ఇందులకు జవాబిచ్చుచు రాజకీయమంత్రిగారు సభలకనుజ్ఞ తీసికొనువారు మొదట రాజకీయేతరములకని చెప్పి సెలవుపొంది రాజకీయములనైన మాట్లాడునారని సెలవిచ్చినారు [illegible] ఛేఛాభిప్రాయములకు తావున్నది రాజ

[illegible] సభా[illegible] [illegible]?
[illegible]
[illegible]
[illegible] కిరణ [illegible] [illegible].

[illegible]యములుగా ఫలానివని గిటుగీచి నిర్ణయించిన [illegible] రాష్ట్రములో నెవ్వరైనను సరియే యాగీ[illegible] నబాట సాహసింతురా? పాపము! [illegible] జనులు తామేమి మాట్లాడుదురో తమకే తెలియని సప్పుడు ఇది రాజకీయము, ఇదికాదు అని నిర్ణయించుకోగలరా.

ఈ మహంతులు తమ కెవ్వరో శత్రువులున్నారనియు వారు క్రొత్తగా నేర్పడిన సంఘములవారనియు, వారి ప్రచారము వలన తమకు బాధ కలిగినదనియు, వారిని శిక్షింపవలయుననియు కోరినారు. కాని వారెవ్వరో తెలుపలేదు. వారు హిందువులలో, హిందూ[illegible]లలో ఏమియు గోచరముగుటలేదు. మంత్రిగారికి మాత్రము వారిమాటలు పిశాచముగా తెలిసినదో లేదో తెలియదు. ఎంతవరకు ఫలానివారు ఫలాని విషయములలో దూషించినారని నిరూపించరో యంతవరకు ప్రభుత్వమువారు నేమియు చేయరు. రాజకీయమంత్రిగా రందుచేతనే యట్టివారెవరైన యుండినచో వారి విషయమై న్యాయస్థానములో అభియోగము తెమ్మని చెప్పుట యెంతయో సమంజసముగా నున్నది

మహంతులవలెనే యి[illegible] సంఘమువారును తమకేమి యిబ్బందులేమైనను ండిన రాజకీయ మంత్రిగారితో నివేదించుకొనిన వారు తప్పక శ్రద్ధ వహింతురని వారిభావపూరితము. ప్రతీయు [illegible]ను విశాలాదర్శముతో కూడి నడియునగు ప్రత్యుత్తరమే నిరూపింపబడుచున్నది.

నిజమే నా?

ఉస్మానాబాదులో నొక స్త్రీని హత్యచేసిన [illegible] గత సంచికలో ప్రకటించినను మా అమీను గారికి తెలియగా [illegible] ఏ పోలీసులైనను [illegible] నిజమైన [illegible]మే యా యమీనుగారికి ఇతర అమీనులకు గుప్తముగా రక్షించుచున్న నా తాలూకా స్త్రీలగలిగ యేమగునో యేమోయని భీతిగలుగుచున్నది.

ఉద్యోగ బదలాయింపు

మేజరు డి. జాలి, డి. యస్. ఓ. యం. సి. గారిని అమెరికా దేశమునకు బదలాయించినందున, వారు యిచ్చోటనుండి తే ౨౮ దిన వెడలిరి.

ఉద్యోగమునుండి తొలగించుట.

ఉద్యోగమునందు దుర్వర్తనమువలన శ్రీ భీమరావుగారి కొమారుడు అం[illegible]గారిని ఉద్యోగమునుండి తొలగించిరి.

[illegible]క వార్తలు

సెలవు

మహబూబాబాదు తాలూకా తహసీల్దారు రావులా[illegible] గారు ఒక నెల సెలవుపై వెళ్లగా, వారి స్థానమున [illegible]సయ్యదు కరీముల్లాఖాదరీ ముంతజం గారు జిల్లా వరంగల్ మున్సరంగా నియమింపబడిరి.

రాజోరా తాలూకా తహసీల్దారు మౌల్వీ బిస్మిల్లాఖాన్ గారు రెండు నెలలు సెలవుపై వెళ్లగా వారిస్థానమున [illegible] మౌల్వీ అబ్దుల్ [illegible] గారు మున్సరింగా నియమింపబడిరి.

బీదరుజిల్లా అవ్వల్ తాలూకాదారులగు మౌల్వీ మీర్ మహమ్మదీఖాన్ గారు సెలవుపై వెళ్లగా యీ క్రింది వారలు మున్సరంగా ఎన్నుకొనబడిరి.

౧. ఉద్గీర్ [illegible] తాలూకాదారు మౌల్వీ మీర్ ఫరుఖుందలీగారిని బీదరు అవ్వలు తాలూకాదారుపై.
౨. ఉద్గీర్ తహసీల్దారు మౌల్వీ సర్దారొద్దీన్ ఖాన్ గారిని ఉద్గీర్ [illegible]పై.
౩. ఉద్గీర్ పేష్కారు మౌల్వీ సయ్యదు అజీజుల్లా హుసేనిగారిని ఉద్గీర్ తహసీల్దారుపై.

నందద్రారు తాలూకాదారు మౌల్వీ [illegible] మొహియొద్దీన్ ఖాన్ గారికి ౧౯ ఫర్వర్దీ ౪౦ ఫ మొదలుకొని ౧వ మహాబెనరు ౪౦ ఫ వరకు సెల వంగీకరింప బడినది.

పాల్వంచ తాలూక మున్సఫులగు మౌల్వీ మిర్జా హుసేన్ అలీఖాన్ గారికి ఒక నెల సెలవంగీకరింపబడినది.

అమరాబాదు తాలూక మున్సఫులగు మౌల్వీ సయ్యదు హైబుల్లా గారు సెలవుపై వెళ్లగా వారిస్థానే మౌల్వీ మహమ్మదు కమాలొద్దీన్ బి. ఎ. ఎల్ ఎల్. బి. గారు మున్సరంగా నియమింపబడిరి.

(పెండ తాలూక తహసీల్దారులగు మౌల్వీ నసీరొద్దీన్ అలీఖాన్ గారు సెలవుపై వెళ్లగా వారిస్థానే కల్లెంత హసీలు పేష్కారు బదియొద్దీన్ గారు మున్సరంగా నియమింపబడిరి.

పాల్వంచ తాలూక మున్సఫ్ మౌల్వీ మీర్జా హుసేన్ గారు సెలవుపై వెళ్లగా వారిస్థానే మౌల్వీ హుసేన్ అలిమిర్జా హైకోర్టు వకీలుగారు మున్సరంగా నియమింపబడిరి.

రాయచూరుజిల్లా అదాలతు మున్సరం జాయదుసజాంలగు రాయెరాజ్ మోహన్ లాల్ గారు సెలవుపై వెళ్లగా యీ క్రింది వారలను మున్సరంగా నియమింపబడిరి.

౧. యాదగీర్ తాలూక మున్సఫ్ మౌల్వీ మీర్ మహమ్మద్ అలీగారిని జాయదు సజాతు రాయచూరుజిల్లాపై.
౨. మౌల్వీ గులాం ఫక్రొద్దీన్ గారిని మున్సఫ్ తాలూక యాదగీర్‌పై.

కష్టగీ మున్సఫు మౌల్వీ సయ్యదు ఇక్రాం హుసేన్ గారు సెలవుపై వెళ్లగా వారిస్థానే హన్మంతరావు బి. ఎ. ఎల్. ఎల్. బి. గారిని మున్సరంగా నియమింపబడిరి.

రాకపోకలు.

అదాలతు ఫౌజ్దారి నాజం అవ్వల్ మౌల్వీ మీర్ హాషిం అలీఖాన్ గారు సెలవు తీసికొని బెంగుళూరుకు వెళ్లియుండిరి. గడచిన శుక్రవారము నాడు తిరిగివిచ్చేసిరి.

భట్ జీబాబుగారి నిర్యాణము

కందికల్ మొహల్లాలో నివసించుచున్న హైద్రాబాదులో ప్రఖ్యాతిగాంచిన భట్ జీబాబుగారు తేది ౨౫ తేదీనాటిరాత్రి ౯ గంటలకు మరణించినందులకు నెంతయు విషాదకరము. వీరిసత్పుత్రులు పరమేశ్వరుడు వారియాత్మకు శాంతికలిగించుగాక!

నిన్నటిదినము వీరిశవము భజనలతో ఊరేగింపుచు రాజా రాయాన్ బహాదురుగార్ల దేవిడీలగుండా ఊరేగింపుతో రాజా రాయాన్ తోటలోనికి ప్రవేశించిరి. వేలకొలది జనులు అందుపాల్గొనిరి. తదుపరి శ్రీవారు కూర్చొను స్థలములో సాయంకాల మూడుఘడియలకు సమాధిచేసిరి.

వీరి మరణమునకు సంతాపము వెలిబుచ్చుటకుగాను లాల్ దర్వాజ, గౌలీపురం, షాలిబండ, గంజ్ ఉప్పుగూడెం, షాలిబండదుకాణముల వారుతమ తమదుకాణములనుమూసి భజనలలోపాల్గొనిరి.

కీ॥ శే॥ పండిత కేశవరావుగారు

కీర్తిశేషులైన కేశవరావుగారి మరణము గూర్చి సంతాపమును వెలుపరచుటకు గుల్బర్గాలో సెషన్ అదాలతు న్యాయమూర్తి అగు అమీనల్ హసన్‌గారి అధ్యక్షతతో నొకసభ ఆసఫ్‌గంజులో ౨౧ తేదినాడు జరుపబడెను. వీనిలోను బే హాదుగారు, మరికొందరుఉద్యోగులు, స్థానిక ప్రముఖులును, పాల్గొనిరి. తమసంతాపమును వెల్లడించిరి తదుపరి యీక్రింద వ్రాయబడినతీర్మానములు అంగీకరింపబడి వినాయకరావుగారికిపంపకపరచిరి.

కీ॥ శే॥ పండిత కేశవరావు ఎడ్వకేటు, హైకోర్టుజడ్జిగారు, మరణించుటచే ౨౧ తేదినాడు గుల్బర్గాయందు నొకసభ జరుపబడి సంతాపము వెల్లడించుచుంటిమి. వారు మరణించుటచే చాల నష్టము సంభవించెను. పరమేశ్వరుడు వీరియాత్మకుశాంతియు వీరికుటుంబమునకు దుఃఖోపశమనము కలిగించుగాక! వీరిమరణము విషాదకరము.

ప్రకటన.

సన్ ౧౩౪౧ ఫసలి కొరకు కన్సర్వెన్సీ సంబంధమైన వస్తువుల తయారు చేయుటకై కావలసియున్న సామానులకుగాను ధరలు (గుర్తు) యివ్వదలచియున్నాము కనుక. ఇష్టమున్నవారు ౩౧ తేదీ ౧౩౪౧ ఫసలి (ఆదివారము) నాడు ఉదయము ౧౦ గంటలవేళ వ్రాసిన లిఫాపాలో టెండరులు సఫాయీ కమిషనరు గారి యిజ్లాసులో దాఖలు చేయవలెను. ఇట్టి టెండరుల వెంట నూటికి రెండు రూపాయల చొప్పున ధరవతుకూడా దాఖలు కావలెను. తేలిపత్రముకు టెండరులపైన ఏమాత్రము లిహాజు కాజాలదు.

ఎవరినిరఖు (ధరలు) మంజూరు అగునో వారు హుకుము (ఆర్డరు) జారీఅయిన తారీఖునుండి వక నెలలోగా యావత్తు సామాను సఫాయీ గాడీఖానాలో తెచ్చి దాఖలు చేయవలయును. ఈప్రకారము చేయని పక్షమున ఆర్డరు రద్దుచేసి ధరవతు జప్తుచేసుకొనుట కాగలదు.

వివరములుగల ప్రకటన వేరే ప్రకటించబడినది. సామానుల ఫెహరిస్తు మహాకమ్మాసఫాయీలో దఫ్తరము ఉండే సమయములో చూచికొనవచ్చును. ఇదిగాక ఇతరసంగతులుకూడా తెలుసుకొనవచ్చును.

అష్రఫ్ నవాజ్‌జంగ్
కమిషనర్ సఫాయీ హైదరాబాద్

రాచకీయ మంత్రి గారికి హిందూ మతనాయకుల నియోగము

వ॥ ఘ॥ నిజాంగారికి తమరాజభక్తిని కనుబఱచుట

—

విష్ణుసనాతన ధర్మసంఘనాయకులు ౧౬ గురు ౨౦వ తేది ఉదయం రాచకీయమంత్రిగారిని సందర్శించిరి. ౧౬ గురు మహాంతులలో ప్రముఖులు:— ౧. శ్రీమహాంత గోపాలదాసుగారు ౨. శ్రీమహాంత నారాయణదాసుగారు ౩. శ్రీమహాంత జగన్నాథదాసుగారు ౪. శ్రీమహాంత ప్రేమదాసుగారు. హిందూమతనాయకుల విన్నపమేమనగా:—

తాము సనాతన విష్ణుధర్మనాయకులనియు అదేషమహంత మత బైరాగులనియు, సంస్థానశ్రేయస్సును భంగపఱుప నుద్దేశము లేదనియు, ప్రజాశాంతికిని ప్రభుత్వశ్రేయస్సు భంగమునకు నాస్పదమైన ఉద్యమముల నిరశించెదమనియు, తెలిపిరి. భగవత్ప్రార్థన, భగవంతుని ఉద్దేశ్యము ను ప్రజలకు బోధించుటయే వారిముఖ్యోద్దేశము ని తెలిపిరి' శ్రీకృష్ణుడు భగవద్గీతలో వక్కాణించినట్లు తాము తమప్రభువును భగవంతునిగా భావించెదమనియు, విప్లవకారుల నణచుటకు ప్రభుత్వమునకే సహాయపడెదమనిరి.

బహిరంగసభలు జరుపుకొనుటకు, మరికొన్ని నిబంధనలను తొలిగించుటకు, ప్రభుత్వ ఉత్తరువు నొసగమనివేడిరి. తాము సర్వదా శాంతిప్రియులనియు, సదాభగవధ్యానమునందే నిమగ్నులై యుందుమనియు, ప్రభుత్వమునకు విరుద్ధమగు నుద్యమములలో పాల్గొనమనియు తెలిపిరి.

ప్రభుత్వ సహాయమున దేవాలయములు పోషింపబడు చున్నందులకు వందనములు అయితే అట్టి సహాయమును పొందనటువంటి దేవాలయములకు సహాయ మొనరింప ప్రార్థితులు.

తాము శ్రీరాముడు, శ్రీకృష్ణుడు మొదలగు వారి అనుచరులనియు, మధ్య కొంతమంది నూతన జాతివారు ప్రబలి తమ మతమును దూషించుచున్నారనియు, అట్టివారిని న్యాయముగాశిక్షింపమనియు ప్రార్థించిరి. తమ సన్మానమును ప్రభువుగారికి విన్నవింపమనిరి.

కడపట ప్రభువుగారికి రాచకీయ మంత్రిగారికి భగవంతుని ఆశీర్వాదములకు పాత్రులని తెలిపిరి.

రాచకీయ మంత్రిగారి ఉత్తరము

శ్రీ రాచకీయ మంత్రియును, శ్రీ రాచకీయ కార్యదర్శియును, శ్రీరతుకభట ఖాజా మహ్మదీయును, ముగ్గురు కలసి యీక్రింది జవాబిచ్చిరి.

మహాంతులందఱును గూడివచ్చి గౌరవించినందులకు స్వాగతమనిరి. ప్రభుత్వమునకు అసంతృప్తి కలిగించెడి ఉద్యమములతో సంబంధము లేనందులకు, ప్రజా శాంతికిని శ్రేయస్సుకును భంగము కలుగు ఉద్యమములను నిరశించినందులకు, ఆశావహ సంఖ్యాకులగు ప్రజలిట్లొనరించుట, ప్రభుత్వ శాశ్వత నిర్మాణములకు శ్రేయోదాయకమగు చిహ్నముగా కనపడుచున్నది. ఇందులకు అభినందించితిమనిరి. అటువంటి ప్రజలున్న ప్రభుత్వ అతిశయోక్తి వేరుగ చెప్ప నక్కరలేదు.

శ్రీకృష్ణుని సమానముగా ప్రభువును భావించిన ప్రజలకు రాజభక్తి యెట్లు పరిణమించినదో తెలినది. భావి రాజ్యాంగ పరిణామమునకు నిదియొక సూచన, ప్రభువునకు సహాయాస్పదులుగా నుండువారు చెదరగూడదు. ఇతరదేశ ప్రజలయందు గూడ నిట్టిభావమే యుండవలయును, జపాను దేశ ప్రజల రాజభక్తి నొకనిదర్శనము. ఆంగ్లేయులు నట్టివారే, మహమ్మదీయులు దేవునియందును, దేవదూతయందును, రాజుయందును భక్తులై ప్రవర్తించెదరు.

శాంతియుక్తమైన ప్రజలకు చట్ట నిబంధనలుండగూడదనిరి. అనవసర యిబ్బందు లేమైన కలిగినచో అట్టివేవో సక్రమముగా దెలిపినచో వాటిని విచారించి మీకు బాగొనరింతుమనిరి. రాచకీయములుగా నటువంటి సభలు జరుపుకొనుటకని చెప్పి ఉత్తరువుబడసి తర్వాత సభలో ప్రభువును దూషించుట కడంగెదరు. అట్లొనర్చుట సరిగాదు. ఈకారణమువననే సభలు జరుపుకొనుటకు ఉత్తరువునిచ్చు ఉద్యోగస్థులు అట్టి తరుణములలో ఆలసించెదరు. రాచకీయ ఉద్దేశములేనటువంటి, ఇతర మత ద్వేషము లేనటువంటి మతసభలుజరుపుకొనుటకుఉత్తరువుబడయగలరు.

దేవాలయముల కొరకు ద్రవ్యసహాయము వలననే, ప్రభుత్వమువారి మతాభి లాషత్వము వెల్లడియగుచున్నదని నుడివిరి. నూతన దేవాలయముల నిర్మాణమునకును పురాతన దేవాలయముల మరమ్మత్తులకును అర్జినిచ్చుకొనినచో సహాయమొనరించుటకు అశాఖాధికారులకును, ప్రభుత్వమునకు దెల్పెదననిరి. వలనన అశాఖకును వీరిశాఖకును సంబంధములేదట!

క్రొత్తమతము ౪౦, ౫౦, వందసంవత్సరములనుండి నెర్పడినదనిన్ని హిందూ మతమునకు విరుద్ధముగా నున్నదనిన్ని కనుబరచినందులకు మతమొక శతాబ్దముగా నున్నదనియు మీమతమును నిందించుచు పరిహసించుచున్నదనియు నాకు తెలియ ననిరి. ఇట్టిదూషణలవలన ఎవరికిని యేలాటి హాని కలుగదుకాని అట్టిఅపనిందవాక్కుల పలికెడివాని, కుద్వేషము, జ్ఞానశూన్యత తెలియుచున్నది. అందువలన వారినోళ్లు మలినమగుచున్నవి. ఎవరైనా యిండ్లలో తిట్టుకొంటె ఏమిచేయ నశక్తులము. బహిరంగముగా దూషించినచో ప్రభుత్వమువారు మిమ్ముల రక్షించెదరనిరి.

ప్రభుత్వమునకు సహాయాస్పదులుగ నుండుటకు మీరిచ్చు గనుపరచినందులకు సంతసించితి ననిరి. అయితే, భగవంతునిదయవలన కొంతకాలములో అందఱముచాలదగ్గఱబంధువులమగుదుమని కోరుటయే మీకోరికలకునాకోరికకుగల స్వల్పభేదముఅని తెలిపిరి.

మీ స్వాగతమును మీ రాజభక్తిని శ్రీప్రభువారికి తెలిపెదను. వారు మీ స్వాగతమును స్వీకరింతురని నమ్మెదను.

మీరుకోరిన ప్రభుసన్నిధి విషయమై నేనేమి చెప్పజాలను. అయితే వారికి విన్నవించెదను.

మీయొక్క ఆహ్వానతకు నాయొక్క సంతోషమును తెలుపుచూ మీకువందనములు ధన్యవాదములు అర్పించుచున్నానని తుది వాక్యములతో ముగించిరి.

—

వేటు.

మైసూరు సంస్థాన దివానుగారైన శ్రీ సర్ మిర్జాఇస్మాయిల్‌గారు మైసూరులో వేటాడుటకుగాను శ్రీనవాబు మోయినద్దౌలాబహాదూరుగారిని పిలిపించిరని తెలియుచున్నది. వీరు వేటాడవలసినవి నాలుగుపులులును, నాలుగు ఏనుగులని తెలిసినది.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (లిమిటెడ్)

కేంద్రస్థానము బొంబాయి

ఇతరులచే అంగీకరించబడిన పెట్టుబడి	రు 3,36,00,000
తిరిగి చెల్లించబడిన పెట్టుబడి	రు 1,68,00,000
భాగస్థులయొక్క రిజర్వు లైబిలిటీ	రు 1,68,00,000
రిజర్వు మరియు ఇతర ఫండ్లు	రు 70,00,000

భారత దేశమంతటను ముఖ్యపట్టణములయందు దీని శాఖలుగలవు.

స్థానిక శాఖలు: హైదరాబాదు సికింద్రాబాదు

చాలా డిపాజిట్లు — ... మరియు బీజీ చలామణిలలోగూడ ఖాతాలు తెరువబడును. ఒకే మనిషి రెండు చలామణిలలోగూడ ఖాతా తెరచుకొనవచ్చును.

సేవింగు బ్యాంకు డిపాజిట్లు — ... బీ.జీ రెండు చలామణులలోగూడ ఖాతాలు తెరువవచ్చును. బాలీకి 3½ మిత్తి బీ.జీ కి ... ఒకే రెండుచలామణులలోగూడ ఖాతాలు తెరువవచ్చును.

స్థిరమైన డిపాజిట్లు మరియు కొద్దికాలపు డిపాజిట్లు — దీర్ఘకాలపు డిపాజిట్లను, కొలదికాలపు డిపాజిట్లను, రెండు చలామణులలోగూడ సమంజసమైన వడ్డీ రేట్లపై తీసుకొనబడును. వడ్డీ రేట్ల దరఖాస్తుపెట్టి తెలుసుకొనవచ్చును. స్టెర్లింగు ... మరియు టెలిగ్రాఫిక్ ... సరుకు హైదరాబాదునుండియే ...

బంగారు కమ్మీలు (Goldbard ... గారి టంకశాలలో అచ్చొత్తబడిన ... తులముల ... యు అయిదుతులముల బంగారు కమ్ములు అమ్మకమునకు సిద్ధముగా ...

సేఫ్ కస్టడీ. కట్టబడిన ప్యాకేజీలున్ను మరియు సెక్యూరిటీలు భద్రముగానుంచు బాధ్యతపై తీసుకొనబడును మరియు ఆఖరివానిపై మిత్తి ... తీసికొనబడును.

అన్నివిధములైన బ్యాంకువ్యవహారములు జరుపబడును.

డి స్టార్ ఆఫ్ ఇండియా

ఇండస్ట్రియల్ ఇండుజనరలు అస్యూరెన్సు కంపని లిమిటెడ్ మద్రాసు

5 స్టార్ ముఖ్యవిషయములు

1. మిగుల తక్కువ ప్రీమియములు
2. డాక్టరు పరీక్షలేదు
3. శాస్త్రీయమగు స్కీములు
4. ... భాగపద్ధతి లేదు
5. గవర్నమెంటు సెక్యూరిటీలు ...

గవర్నమెంటు సెక్యూరిటీలు	రు **65000**
చెల్లించిన క్లెయిములు	రు **150000**
సంవత్సర ఆదాయము	రు **150000**

శ్రద్ధతో గ్యారంటీగా పనిచేయబడును.

ఏజంట్లు ప్రతి జిల్లా తాలూకాలలోను కావలయును.

ఇట్లు

చీఫ్ సెక్రటరి

డి. స్టార్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రియల్ అండు జనరల్

అస్యూరెన్సు కంపని లిమిటెడ్ ... కొండ

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

హైదరాబాదు దక్కను

వడ్డీల వివరము

కల్దారు సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	4½%
హాలీ సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	4%
హాలీ లేక కల్దారు కరెంటుఎకౌంట్లు	
(జనవరినుండి జూన్ వరకు)	3½%
కల్దార్ కరెంటు ఎకౌంట్లు	
(జూలైనుండి డిసెంబరువరకు)	

ఎకౌంట్లు ఒక్కరి పేరనే హాలీలోను కల్దార్‌లోను తెరువవచ్చును.

ఫిక్సెడ్ డిపాజిట్లు తీసుకొనబడును.

... వివరములు, బ్యాంకునందు తెలుసుకొనవచ్చును.

బ్యాంకు ఉదయం 9 గంటనుండి తెరచియుండును.

శాస్త్రి, ఎం. ఏ. సర్. ఏ. ఐ. బి — సెక్రటరి

ఎస్. ఎమ్. ఎస్. విజయం — ఏజంటు

శ్రీ కృష్ణభవన హొటలు

ఆబిడ్ బిల్డింగు హైదరాబాదు

ఇచ్చట మంచి భోజనము, ఫలహారములను అభించును ... ఫలహారములు ... ప్రయాణికులకు సౌకర్యములు కలవు. ... సామానులు ... తక్కువ ధరకు అద్దెకు ...

కే. యస్. కృష్ణయ్య — ప్రొప్రయిటర్

Sree Krishna Bhavan Hotel.

ప్రకటన

యం. ఆర్. ... యస్. ఆర్ పి.హెచ్.యస్. (...) హార్టికల్చరల్ సర్వేఆఫీసరు

ముల్ ఘుల్ నిజాము వ్యవసాయశాఖ హైదరాబాదు ...

౧౯౩౦ జూన్ (అమర్దాదు) హైదరాబాదులో ఫలముల ఎగ్జిబిషన్ జరుగనున్నది ... రెసిడెన్సీ ... హెడ్ పోలీసుస్టేషన్ వద్ద ... హార్టికల్చరల్ వ్యాపారమును మరల ప్రారంభించి, తోటపనుల నిమిత్తమై యితరులిచ్చు సలహాలను పొందుచు, ప్రకృతి అలంకారమునకు తగిన తోటల నిర్మించుచు, బాగుగా పరిశీలించి నటువంటి కూరగాయలు, పుష్పముల విత్తనములు, మొలకలు మొదలగువాటితో నుండును. క్యాటలాగును నుచితముగ పొందవచ్చును.

... ౧౯౩౦

గోలకొండ బుక్ డిపో

గ్రంథము	వెల
౧. రెడ్డికులనిర్ణయచంద్రిక	౧–౪–౦
౨. సంఘోద్ధరణము	౧–౪–౦
౩. కమ్మనాయుడురాజుల మంత్రావళి	౦–౩–౦
౪. గయోపాఖ్యానము	౦–౭–౦
౫. కృష్ణాలహరి	౦–౩–౦
౬. చారుమినార్ (పద్యములు సచిత్రము)	౦–౨–౦

వరా:— వ్యాపారస్థులకు మంచి కమీషను ఇయ్యబడును. వెంటనే వ్రాసి తెప్పించుకొనుడు.

మేనేజర్ గోలకొండబుక్ డిపో

సుల్తాను బజారు హైదరాబాదు దక్కను

... మలబద్ధకము, నరములు బలసిపోవుట అగ్ని మాంద్యము, నరములు బలహీనతె, ... అగువారికి ప్రపంచ ప్రసిద్ధి బడసిన మా

ఆతంక నిగ్రహ మాత్రలు

అద్భుతమగు మందు

50 సంవత్సరములు ప్రసిద్ధి నున్నది.

32 మాత్రల డబ్బి 1–8 1 రూ

4 రూపాయలకు 5 డబ్బిలు

ఉచితము! ఉచితము!

కామ శాస్త్రము

ఆరోగ్యమునకు, ఐశ్వర్యమునకు అభివృద్ధికి చక్కని దారిచూపునది ఉచితముగా ... పంపబడును ... కావలసినవారు ఈక్రింది వారికి వ్రాయుడు:—

ఆతంక నిగ్రహ ఫార్మసి

26, బ్రాడ్వే మద్రాసు

REG No N 45

RegNo.M.2165

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad and Edited by K. Balakrishna Reddy